


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం 4 ఆగస్టు 2025 పేజీలు 8


# బూచేపల్లిని దర్శి ప్రజలు క్షమించరు

**రైతుల పొలాలు బూచేపల్లి దాబాల్లా కనిపిస్తున్నాయా**

**ఉనికిని కాపాడుకునేందుకే సీఎంపై నిందలు తగవు**

**ప్యాలెస్ కూర్చొని సెట్టింగుల అలవాటు మీ నాయకుడు జగన్‌ది**

**ప్రజా నాయకులు చంద్రబాబు.. పరదాల చాటు నాయకుడు జగన్**

**జడ్పీ నిధులు దుర్వినియోగం చేసింది మీరు కాదా?**

**ఏబిఎం ఆస్తులు కొల్లగొట్టింది మీరు కాదా..**

**నేను బిల్డింగ్ పడగొట్టించానని నిరూపిస్తే రాజకీయాలకు దూరం**

**మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అని సవాల్**

**సీఎం పర్యటనకు సహకరించిన ప్రజలు, అధికారులు, కార్యకర్తలకు ధన్యవాదాలు**

**మీడియా సమావేశంలో దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: 'అన్నదాత సుఖీభవ' పథకం ప్రారంభంపై దిగజారుడు విమర్శలు చేసిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని అన్నదాతలతో పాటు దర్శి ప్రజలు ఇక క్షమించరని, దర్శిలో బూచేపల్లి కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయి తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మండిపడ్డారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని ప్రజల వాటిని నమ్మే పరిస్థితిలో లేరని లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలోని ఆమె నివాసంలో ఆదివారం

మిగతా 8లో

# బూచేపల్లి నోరు అదుపులో పెట్టుకో..

**ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తేలేదు**

**సీఎం పర్యటనపై చౌకబారు విమర్శలు సిగ్గుచేటు**

**'అన్నదాత సుఖీభవ'ను అదృష్టంగా భావిస్తున్న రైతన్నలు**

**కూటమి పాలనలోనే జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యం**

**మీడియాతో టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బూచేపల్లి నోరు అదపులో పెట్టుకో, కూటమి ప్రభుత్వంపై ఇష్టమెచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏపి పర్యాటక సంస్థ అభివృద్ధి ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హెచ్చరించారు. అయిదేళ్ల వైసిపి విధ్వంసమైన పాలన చూసి ప్రజలు చెప్పుతో కొట్టినట్టు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా బుద్ధిరాలేదని మండిపడ్డారు. ఆదివారం ఒంగోలులోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నూకసాని మాట్లాడారు. 75 ఏళ్ల వయసులో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎర్రటి ఎండలో అన్నదాత సుఖీభవ పథకాన్ని

మిగతా 8లో

# సామాజిక సేవల పెంపు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత, సేవల పెంపునకు ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీల కార్యకలాపాలు, ప్రాజెక్టులు గత అయిదేళ్లలో కేటాయించిన నిధులు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయక మంత్రి సురేష్ గోపి వివరణ ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలు లాభాలనే కాకుండా సామాజిక, పర్యావరణ, దాతృత్వ, నైతిక, ఆర్థిక రంగాలకు సంబంధించి సుస్థిరత సాధనకు కార్యకలాపాలు, ప్రాజెక్టులు తప్పక నిర్వహించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలో పలు ప్రభుత్వ రంగ సంస్థలు ఆరోగ్యం, విద్యుత్, విద్య, ఇండ్లు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, మహిళాభివృద్ధి, పర్యావరణ, వృద్ధులు, మత్యకార తదితర సంఘాలకు మరియు వికలాంగులకు సంబంధించి



సుస్థిరతను సాధించుటకు పలు కార్యకలాపాలు, ప్రాజెక్టులు చేపట్టునని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల పాలకమండళ్ళు వాటి నిర్వహణకు అధికారాలు కలిగివుంటాయని, సదరు సంస్థలు స్వయంగా కాని లేక ఎంపిక చేయబడిన ఏజన్సీల ద్వారా గాని నిర్వహిస్తాయని తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పోరేషన్,

మిగతా 8లో




# ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్‌లో డిప్లొమా ఫ్రెషర్స్ డే

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్‌లోని పాలిటెక్నిక్ విభాగంలో డిప్లొమా ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం రోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. మొదటి సంవత్సరం విద్యార్థులకు స్నేహపూర్వకంగా స్వాగతం పలికేందుకు రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా.కంచర్ల విజయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డా.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ 'ఫ్రెషర్స్ డే అనేది విద్యార్థి జీవితంలో మరిచిపోలేని ఘట్టం. ఇది కొత్త పరిచయాలకు వేదికగా నిలుస్తుంది. విద్యార్థులు చదువులో మెరుగవడమే కాకుండా, తమ ప్రతిభను గుర్తించుకునే, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకునే అవకాశంగా ఈ రోజు ఉపయోగించుకోవాలి' అని అన్నారు. చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే దిశగా నిశ్చయబద్ధంగా ముందడుగు వేస్తున్నాం.. అని స్పష్టం చేశారు. డిప్లొమా స్థాయిలోనే విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అలవరచుకోవాలని, కాలేజీ అందిస్తున్న శిక్షణ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 'చదువుతో పాటు ఆనందించండి ఆనందిస్తూ నేర్చుకోండి నేర్చుకుంటూ విజయం వైపు అడుగులు వేయండి!' అని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ వేడుకలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శించారు. విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శనలు వేడుకకు ప్రాణం పోసినట్టు అయ్యాయి. వారు చూపిన ఉత్సాహం, ప్రతిభ, సమన్వయం ఈ వేడుకను ఘనవిజయంగా మార్చాయి. ఈ వేడుకలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.హరిబాబు, అన్ని విభాగాల హెచ్ఓడిలు, బోధనా, బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









## అమ్మవారికి సంయుక్త కలెక్టర్ ప్రత్యేక పూజలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధి గాంచిన చందోలు భగలాముఖి అమ్మవారి ఆలయానికి బాపట్ల జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్ దంపతీ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వేద ఆశీర్వచనం జరిపించి శ్యాలువా, అమ్మవారి చిత్రపటంతో ఆలయ కార్యనిర్వహణ అధికారి జి నరసింహమూర్తి సత్కరించారు. దేవాదాయ శాఖ మాస పత్రిక అయినటువంటి ఆరాధన పుస్తకాన్ని వారు భక్తులకు దేవస్థానం తరపున ఉచితంగా అందజేశారు. ఆదివారం శ్రీ అమ్మవారి ఆలయానికి పుచ్చకుర్తి వారి పాలెం, ఏమినేనివారి పాలెం నుండి విశేషం భక్తులు విచ్చేసి శ్రావణమాసం సందర్భంగా పసుపు కుంకుమలు సమర్పించారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల పరిషత్ నిధులు రూ 5 లక్షలతో భట్టిప్రోలు మండలంలోని కోనేటిపురం గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ స్థానిక ఎంపీటీసీ అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.త్వరగా సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ,వైస్ ఎంపీపీ మల్లోలు ఉషారాణి, నాయకులు మల్లేశ్వరరావు,నాగబాబు,స్థానిక నాయకులు పడమటి ఏడుకొండలు,గుర్రం నాగబాబు,మాజీ గ్రామ సర్పంచ్ జల్లి కుటుంబరావు,జంపని శ్రీనివాసరావు, మురాల పుల్లయ్య,జంపని ప్రసాదు పాల్గొన్నారు.




## ఎంపికైన అభ్యర్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సన్మానం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల జాబితా లో బాపట్ల టౌన్ హాల్ లోని న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులైన నిరుద్యోగ స్నేహితులు బోయిన వెంకట్రావు, షేక్ రఫీ, షేక్ రబ్బాని, ఆసోది వెంకటరెడ్డి, గోపి ఎంపికయ్యారు. పీసీ సాయిబాబు ఆధ్వర్యంలో వీరిని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల సభ్యులు దుశ్శలవాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. వీరులో బోయిన వెంకటరావు ఉమ్మడి గుంటూరు జిల్లా లో 13వ ర్యాంకు సాధించడం విశేషం.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు, జేవి కృష్ణారావు, జట్టా శ్రీనివాసరావు, కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త, బూర్లె రామ సుబ్బారావు,ఎల్ పి కుమార్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, తటవర్తి సుబ్బారావు, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

**రూ.16831లు నగదు స్వాధీనం చేసుకున్న ఎస్సై ప్రేమ్‌కుమార్**

కొండేపి, మేజర్‌న్యూస్: శనివారం అర్ధరాత్రి సుమారు పన్నెండు గంటల సమయంలో మండలంలోని చిన్నకళ్ళగుంట గ్రామంలోని శివారులో ఉన్న పొలాలలో పేకాట ఆడుతున్న వారిని స్థానిక యస్ఐ బి.ప్రేమ్ కుమార్ తన సిబ్బందితో కలసి వారిపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్ద ఉన్న రూ.16,831లు నగదును స్వాధీనపరుచుకొని వారిని నగదును కోర్టులో హాజరుపరచినున్నట్లు తెలియజేశారు. వీరి వెంట స్టేషన్ సిబ్బంది అనీల్ తదితరులు ఉన్నారు.

## ప్రజలు,రైతుల సమస్యలపై స్పందిస్తే కక్ష సాధింపా!



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం పనిచేసే నాయకుల పై కక్ష సాధింపు తో వేధించటం సముచితం కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ వ్యవసాయ విభాగం అధ్యక్షులు గోపాలం రాము ఆరోపించారు.ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం లో ని భట్టిప్రోలు సమీపంలో నీ డ్రైన్లలో గుర్రపు డెక్క చేరి మురుగు పోయేందుకు అవకాశం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటీ అశోక్ బాబు ఆందోళన చేపడితే దిగివచ్చిన ప్రభుత్వ యంత్రాంగం మురుగు కాలువలో గుర్రపు డెక్క తొలగింపుకు చర్యలు చేపట్టారన్నారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులు ఆ పనులు చేయకుండా నిలుపుదల చేయటం దారుణమన్నారు.ఈ విషయంపై అశోక్ బాబు డ్రైనేజీ అధికారులను ప్రశ్నించి డ్రైన్లు బాగు చేయకుంటే ఆందోళనకు దిగగా అధికార పక్ష నేతలు ఒత్తిడితో పోలీసులు అశోక్ బాబు పట్ల అమానుషంగా ప్రవర్తించారన్నారు.గత మూడు రోజులుగా వైద్యశాలలోనే ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ బాబును ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు.రోజు రోజుకు ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని అధికారులు తక్షణం స్పందించకుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని రాము హెచ్చరించారు.

## 'శ్రీకృష్ణ సంపత్ కుమార్'కు కళాపురస్కారం



అద్దంకి మేజర్ న్యూస్. తరంగ గాన లోకంలో అపూర్వమైన ప్రతిభను ప్రదర్శిస్తున్న ఘోరకవి శ్రీకృష్ణ సంపత్ కుమార్ కు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల విస్తృత కళాపురస్కారం అందజేసారు. ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం స్థానిక పుట్టంరాజు కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పద్యకవి డి.వి.యం. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభకు చప్పిడి వీరయ్య సభాహ్వానంతో శ్రీకారం చుట్టబడింది. పురస్కార గ్రహీత సంపత్ కుమార్‌ను వారణాసి రఘురామశర్మ పరిచయం చేయగా సంపత్ కుమార్ ను తరంగగానంలో జీవితాన్ని అంకితం చేసిన మహనీయునిగా సత్యనారాయణ అభివర్ణించారు. ఈ సందర్భంగా శ్రీ సింగరకొండ నృసింహ క్షేత్రంకు, నారాయణ తీర్థుల వారికి గల సంబంధాన్ని పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి వివరించారు. పోలూరి వెంకట శివరామ ప్రసాదు శ్రీకృష్ణలీలాత రంగిణీ వైభవాన్ని విశ్లేషిస్తూ ఉపన్యసించారు. ఎన్.వి.యల్. హనుమంతరావు, నారాయణ బాలసుబ్రహ్మణ్యం, యు.వి. రత్నం తదితరులు సంపత్ తరంగ సేవలను ప్రశంసించారు. అనంతరం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులు ఘోరకవిని పదివేల రూపాయల నగదు, పట్టు వస్త్రాలు, జ్ఞాపిక, సన్మాన పత్రంలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.వి. పోలిరెడ్డి, కోశాధికారి చుండూరి మురళీ సుధాకరరావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, యు.దేవపాలన, జి.దివాకరదత్తు, ఆర్. రాజశేఖర్, రత్నాకం రాము, వై .త్యాగరాజు, మోటుపల్లి రామదాసు, మలాది శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ , కూరపాటి రామకోటేశ్వరరావు, ఆర్టిస్టు బాలు, శ్రీమన్నారాయణ, మక్కెన వెంకటేశ్వర్లు, పి.అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిచర్డ్ సన్ సాల్మాన్ మరణం తీరనిలోటు



చీరాల మేజర్, మేజర్‌న్యూస్: సాల్మన్ సెంటర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ రిచర్డ్సన్ సాల్మన్ మృతి చీరాల ప్రాంతానికి తీరని లోటని పలువురు అన్నారు. చీరాల ప్రాంతానికి సుదీర్ఘ కాలం పాటు వైద్య సేవలు అందించిన డాక్టర్ సాల్మన్ మృతి చెందటం బాధాకర మన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమాట సాంబు, మాజీ కౌన్సిలర్ పులిపాటి బాబురావు, మాజీ కొత్త పేట సర్పంచ్ చుండూరు వాసు, పేర్లి రత్నం, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లి బాబు, ఆకురాతి రేవంత్, లాయర్ విజయ్ కుమార్, డాక్టర్ మధు సాల్మాన్, డాక్టర్ ఆరికాటి ఉమామహేశ్వరరావు, డామినిక్ లూయిస్, చిమాట కాటంరాజు, పున్నయ్య, చిమాట, ఉమామహేశ్వరరావు, నలిగిల కిషోర్, కానిస్టేబుల్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలానికి చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందినరేగుళ్లగడ్డ మాధవి గారికి 92,226 లు వేటపాలెం గ్రామంకు చెందినయర్రగుంట్ల శంకర్ కు రూ 55,700లు,చినగాదెలవర్రు గ్రా గ్రామానికి చెందిన తాటిశెట్టి ఏడుకొండలు కు రూ 39, 884లు దుండిపాలెం గ్రామానికి చెందిన తాగరపు ఏలీసమ్మ కు రూ 25, 541 లు,మొత్తం రూ 2,13, 351లు మంజూరు చేసి యున్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు ఆదివారం అందించారు.

## నిబంధనలతో ముగించిన 'తల్లికి వందనం'

బాపట్ల, మేజర్‌న్యూస్: మంచి విద్యాభ్యాసం అందిస్తేనే.. ఉత్తమ భావి భారత పౌరులు తయారవుతారు. భవిష్యత్ తరాలకు అందించగలిగే గొప్ప బహుమతి ఏదైనా ఉందంటే.. అది విద్య మాత్రమే. అలాంటి విద్య.. పేదరికం కారణంగా ఏ పిల్లవాడికీ దూరం కాకూడదనే లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ఒక్కొక్క విద్యార్థికి రూ.15,000 అమలు చేసింది. విద్యార్థుల తల్లి బ్యాంక్ ఖాతాలో రూ.13,000 జమ చేశారు. రూ. 2000 పాఠశాల/ కాలేజీ నిర్వహణకు కేటాయించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు అమ్మబడి నిబంధనలతో తూట్లు పొడిచారని తల్లికి వందనం పథకంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వేస్తానని ప్రకటన చేసి. ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్స్ సేవలు కింద చేస్తున్న వారికి, నాలుగు చక్రాల వాహనం కలిగిన వారికి, నెలకు 300 యూనిట్లు కరెంటు వాడుకున్న వారికి, విద్యాహక్కు చట్టం కింద చేరిన వారికి వెయ్యి చదరపు అడుగుల ఆస్తి కలిగిన వారికి, ఆదాయ పన్ను కట్టే వారికి, 75 % హాజరు లేని వారికి నిలుపుదల చేశారు. చాలీచాలని వేతనాలతో ప్రభుత్వ సంస్థల్లో ఔట్సోర్సింగ్ విధానంలో కొలువులు చేస్తున్న ఉద్యోగులకు తల్లికి వందనం పథకం అమలు చేయలేదు.ఎన్నికల ప్రపంచంలో ఏ నిబంధనలు లేకుండా పథకం అమలు చేస్తానని ఇప్పుడు నిబంధనలతో అమలు చేశారని అర్హులైన అనర్హుల జాబితా బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

**-ప్రజలపై పాలకులు మోపే భారాల నుంచి ప్రజల్ని విముక్తి చేయాలి**
**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి పిలుపు**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలపై భారాలు మోపే పాలకవర్గాల నుంచి ప్రజల్ని విముక్తి చేయడానికి ప్రజా పోరాటాల ఉధృతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.రాంభూపాల్‌తో కలసి మాట్లాడుతూ అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలో హిందూత్వ పేరుతూ పాలకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలు లూటి చేసేందుకు వీలు కల్పిస్తున్నట్లు మండిపడ్డారు. రైతులను ఆదుకుంటానని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయిడు దర్శి పంటపొలాల్లో మీటింగ్ పెట్టి కేవలం రూ 5000 అకౌంట్ల లో వేస్తే సమస్య తీరుతుందా అని ప్రశ్నించారు. రూ 1000 కోట్లు కేటాయించి వర్జినియా, బర్లీ పొగాకు కొనుగోలు చేయమని గగ్గోలు పెడుతుంటే, దీనిపై ఎటువంటి ప్రకటన చేయని ముఖ్యమంత్రి ఎన్ని అభద్దాలు చెప్పి నమ్మిస్తారు అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో తొలుత తొలితరం మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతల్లో చివరి విఎస్ అచ్యుతానందన్, బెంగాల్ పార్లమెంట్ మాజీ సభ్యులు నేపాల్ భట్టాచార్య తదితరులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జి.వి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం. రమేష్, జిల్లా కమిటి సభ్యులు, మండల, పట్టణ కమిటీ సభ్యులతో పాటు జిల్లాలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆగస్టు 8న జిల్లావ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. అదేవిధంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలని, విద్యుత్ భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 5న విద్యుత్ భవన్ వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక చేపట్టిన ధర్నాకు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తీర్మానం చేశారు.

## విద్యార్థి సంఘాల గొంతులను అణచివేసే కుట్రలను వ్యతిరేకించండి: రాజశేఖర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కన్నుసన్నల్లో పాఠశాల విద్యా మండలి ఆగస్టు ఒకటో తారీఖున జారీ చేసిన విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు, రాజకీయపార్టీలను, ఇతర వ్యక్తులను పాఠశాలల్లోకి రానివ్వకుండా జారీ చేసిన జీవోని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజశేఖర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు కొన్ని దశాబ్దాలుగా విద్యార్థుల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యా సంస్థల పరిరక్షణ కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించింది అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో అనేక పాలక పార్టీలు అధికారం కోసం అనేక కుయుక్తులు పడుతుందన్నారు. అధికారంలో ఏపార్టీలు ఉన్న నిస్వార్ధంగా విద్యార్థుల హక్కులుకోసం నిలబడేది విద్యార్థి సంఘాలు మాత్రమేనని తెలియజేశారు.

## 19, 20 తేదీల్లో ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా 13వ మహాసభలు కొండేపిలో ఆగస్టు 19, 20 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఐద్వా జిల్లా ఆఫీసులో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ 1936 ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఏర్పడిందని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మహిళా సంఘాలను కలిపి 1981లో దేశవ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అనే పేరుతో ఏర్పడిందని తెలిపారు. నేడు దేశంలో కోటి 30 లక్షల మంది సభ్యులతో ఐద్వా అన్ని రాష్ట్రాల్లో మహిళా సమస్యలపై ఉద్యమాలు సాగిస్తుందని తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల మాట్లాడుతూ అధిక ధరలు అరికట్టాలని, విద్యా, వైద్యం ఉపాధి పరిస్థితులు మెరుగుపరచాలని, సామాజిక బాధ్యతలను ప్రభుత్వాలు నెరవేర్చాలని ఐద్వా అనేక పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు ఉసా రాజ్యలక్ష్మి, నెరుసుల మాలతి, ఎ. ఆదిలక్ష్మి, కె ప్రసన్న, భావన రాజ్యలక్ష్మి, డి.శారా, కె. రాజేశ్వరి, శాంత కుమారి, కె.అనంతలక్ష్మి, టి.లక్ష్మి పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి: బిఆర్ గౌస్



ఒంగోలు, మేజర్ న్యూస్: గడిచిన మార్చి నెలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులు ఒంగోలు రైల్వేస్టేషన్ రోడ్డులో తొలగించినటువంటి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ కోరారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ఆగస్టు 20వ తేదీన రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమం ఉందని ఈ లోపుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో అదే 20వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని గౌస్ హెచ్చరించారు.

## శ్రీరామ్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీరామ్ హాస్పటల్ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ అధినేత డా. చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ప్రతి నెల మొదటి ఆదివారం ఒంగోలులోని వాకర్స్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏబిఎం జూనియర్ కాలేజ్ వాకింగ్ ట్రాక్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 220 మందికి ఉచితంగా బిపి, షుగర్, హెచ్‌బి, ఈసీజీ, పల్సాక్సి మీటర్ పరీక్షలు, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా నిర్వహించారు. ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తగిన వైద్య సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీలకు స్కానింగ్, ఎముకల పటుత్వ సాంద్రత పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, యూరిక్ ఆసిడ్,పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడునని తెలియజేశారు. డాక్టర్ వంశీకృష్ణ సమాజానికి చేసే వైద్య సేవలను ఒంగోలులోని కొంత మంది ప్రము ఖులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొప్పోలు సామిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సింగోలు శనైశ్వర దేవాలయ ప్రధాన అర్చకునికి ఘన సన్మానం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని నర్సింగోలు శనైశ్వర దేవాలయ ప్రధాన అర్చకునికి సువర్ణకంకణ ధారణ జ్యోతిష్య జ్ఞాన సింధు బిరుదు ప్రదానోత్సవం ఆదివారం లలితకళా సమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ స్వాతంత్ర దినోత్సవ సువర్ణకంకణ అవార్డులలో భాగంగా చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నందు మన నర్సింగోలు దేవాలయ ప్రధాన అర్చకులు జ్యోతిష్కులు డా.పైడిపాటి వెంకట రమణయ్య శర్మని ఎమ్.ఎల్.సి టి.టి.డి బోర్డు మెంబర్ రుద్రరాజు పద్మరాజు, వెంకటేశ్వరరావు (సి.వి రామన్ అకాడమీ ప్రధాన కార్యదర్శి) సినీ ప్రముఖులు శివాజీరాజా చేతులమీదగా వందల మంది ప్రముఖుల మధ్యలో ఘనంగా సత్కరించారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎపిటిఎఫ్ ప్రత్యేక కృషి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిరంతరం పోరాటం చేస్తున్నట్లు ఎపిటిఎఫ్ నాయకులు అన్నారు. ఆదివారం ఎపిటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం సిఎస్ పురం వి.ఆర్.నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మండలశాఖ గత రెండు సంవత్సరాల నివేదిక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటం కృషిని సమావేశంలో వివరించారు. ఎపిటిఎఫ్ సమావేశంలో పాల్గొన్న పలువురు ఎపిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని నిరంతరం రాజీలేని పోరాటం చేసి పరిష్కరించే ఏకైక ఉపాధ్యాయ సంస్థ ఎపిటిఎఫ్ అని అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయులను ఎపిటిఎఫ్ తరపున సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎపిటిఎఫ్ మండల నూతన కమిటీని ఎపిటిఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ పి.రాజ్‌కుమార్ ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధానకార్యదర్శి డి.శ్రీనివాసులు అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడుగా తోటశ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా టి.లక్ష్మీనారాయణ, ఏ.సాయికుమార్, డి.పున్నమ్మ, ప్రధానకార్యదర్శిగా జె.యస్.ఆనంద్ బాబు, కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు,బత్తుల రవీంద్ర, గండి సురేష్, షేక్ రెహనా, జిల్లా కౌన్సిలర్స్‌గా సిహెచ్.సునీతాదేవి, సిహెచ్ చంద్రశేఖర్, కె.చెన్నయ్య, జి.పుల్లయ్య, జి.రామకృష్ణ, బి.చిననారాయణ, ఇండ్ల ప్రసాద్, ఆడిట్ కమిటీ సభ్యులుగా యస్.వహీద్, యం.మధు బాబు, జి.రవీంద్రబాబు, పి.అరుణ, చాంద్ బాషా, కార్యవర్గ సభ్యులుగా ముప్పాళ్ల ప్రసాద్, ఆర్.సుబ్బయ్య, పెంచల నరసయ్య, యన్.వి. నారాయణ, టి.రమేష్, సయ్యద్ సల్మా, యం.నాగమణి, యం.షరీఫ్ అహ్మద్, విష్ణు, యన్.గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటికి ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, పలువురు ఎపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ముస్లిం డ్రైవర్‌ని కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి: షేక్ జిలాని

చీరాల, మేజర్‌న్యూస్: ఆర్టీసీ డ్రైవర్ నూర్ మహమ్మద్‌ను కించపరిచిన వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పేరాల మసీద్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిలాని మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఆర్టీసీ బస్సులో ప్రయాణికులను ఎక్కించుకొని శ్రీశైలం వెళుతున్న డ్రైవర్ నూర్ మహమ్మద్‌ను చెక్ పోస్ట్ వద్ద బస్సును అడ్డుకొని తలపై ఉన్న టోపీని చెక్ పోస్ట్ పోలీసులు తీయించి అవమానపరచడం దుర్మార్గమైన చర్యని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, సర్వమత సమ్మేళనంతో జీవించే భారతీయుల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చెక్ పోస్ట్ పోలీసులు వ్యవహరించడం తీరు దారుణంగా ఉందన్నారు. జరిగిన ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్, ఇబ్రహీం, మున్నా, బాజీ, నాయుడు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చివర భూమి వరకు సాగునీరు: ఎమ్మెల్యే వేగేశన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కాలువ చివర భూమి వరకు సాగునీరు అంది పంటలు సక్రమంగా పండే విధంగా అధికారులు, నీటి సంఘాల నాయకులు, సొసైటీ ప్రెసిడెంట్ లు సమన్వయంతో పనిచేయాలని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామాలలోని చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రెసిడెంట్ లు,డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలోనే రైతులకు మేలు జరుగుతుందన్నారు.గతంలో ప్రభుత్వ హయాంలో లేని విధంగా కాలువలకు సాగునీరు విడుదల అయి రైతులు నాట్లు కూడా వేస్తున్నారన్నారు.చింతాయపాలెం కో అపరేటివ్ సొసైటీలో 600 మంది సభ్యులు ఉండగా 6375 మంది రైతులు లోన్లు ద్వారా లబ్ధిపొందు తుందన్నారు.అనంతరం చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా మద్దిబోయిన



తిరుపతయ్య, డైరెక్టర్లు గా కోసనా రామయ్య,మార్పు పద్మా రావు చేత ప్రమాణం చేయించారు.వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు పమిడి భాస్కరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాడా శ్రీనివాసరావు,కోమట్ల కృష్ణ చలపతిరెడ్డి, బీజేపీ నాయకులు షేక్ బాష,జనసేన పార్టీ నాయకులు చిలకల సురేంద్ర,ముడునూరి రామరాజు,కట్టా సుజాత,సయ్యద్ రఫీ,పఠాన్ అహ్మద్ బాష,కరిముల్లాఖాన్,ప్రకాశరావు, మునిపల్లే చిన్న,యిర్మీయా తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ తల్లికి ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వాడరేవు పంచాయతీ పరిధిలోని కీర్తివారిపాలెం గ్రామంలో పోలేరమ్మ తల్లి కొలుపులు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## నేడు ప్రమాణ స్వీకారానికి ముమ్మర ఏర్పాట్లు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కంభం మార్కెట్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం గిద్దలూరు రానున్న నేపథ్యంలో





పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, డిఎస్పీ నాగరాజుతో కలిసి సభా వేదికను, బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. నేడు జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంలోని టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## షష్టి పూర్తిలో శిద్దా సుధీర్



దర్శి, మేజర్‌న్యూస్: షష్టిపూర్తి కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు టిటిడి బోర్డు మాజీ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ ఆదివారం పాల్గొన్నారు. దర్శి మండలం రాజంపల్లిలో ప్రముఖ డాక్టరు దర్శి ఝాన్సీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కోటిరెడ్డి డాక్టర్ ఝాన్సీ షష్టిపూర్తి కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ హాజరయ్యారు కోటిరెడ్డి దంపతులకు సుధీర్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుధీర్ కుమార్‌ను కోటిరెడ్డి దంపతులు సన్మానించారు.

# టిడిపి కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం అభివృద్ధితో సుపరిపాలన అందిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. తెలుగుదేశం అధిష్టానం పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ఆదివారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ పరిధిలో చెర్లోపల్లె, ఏకునాంపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలును తెలుపుతూ కరపత్రాలు ప్రజలకు అందించి వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, నాయకులు కె.వెంకటకొండయ్య, కేతనబోయిన తిరపతయ్య, కె.రమణయ్య, గుజ్జుల తిరపతయ్య, పెద్దయ్య,రాధాకృష్ణ,భూషణం, నాగరాజు, అంగలకుర్తి తిరుపాలు, పొట్టిపోగు తిరిపాలు, అదెయ్య, మన్నం రామయ్య, దేవయ్య, కె.వెంకటయ్య, రోశయ్య, పలువురు నాయకులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ కంచి కామాక్షమ్మ అమ్మవారి శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 10 వ రోజు ఆదివారం చీదెళ్ళ ఉమామహేశ్వరరావు-శ్రీదేవి దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో శ్రీ కంచి కామాక్షమ్మ వారి అర్చన మరియు పాదారవింద శతకం పారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ శ్రీ కామాక్షి అమ్మవారికి పసుపు నీళ్ల తో అభిషేకం ఒక అద్భుతం అప్పటివరకు ఒక లా ఉన్న అమ్మ వారిని చూస్తే రోమాంచకం అవుతుందన్నారు.గాయత్రి మండపంలో నుంచి చూస్తే అమ్మవారు పకపకా నవ్వుతూ స్పష్టంగా కనబడుతుందనీ,ఇప్పటికీ రెండు గుడ్లు తిప్పుతూ దర్శనమిస్తుందన్నారు. ఆ దృశ్యాన్ని దర్శించిన వాళ్ళు ధన్యులు. ఈ కార్యక్రమంలో మద్దుల నలిని ఎండురి సూర్యప్రభ,తూనుగుంట్ల కన్యాకుమారి,శ్రీవాణి,లక్ష్మీ ప్రసన్న బొమ్మిశెట్టి శ్రీవాణి,బూర్లె హేమ పద్మ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో అధికారులు చేతివాటం

కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రం అయినటువంటి కొండేపి మండలంలో జాతీయ ఉపాది హామీ పథకం ద్వారా పేద ప్రజలకు అందించేటువంటి కూలి పనులలో తీవ్ర అవినీతి చోటుచేసుకున్నది. గ్రామాల్లోనే పేద ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఉపాధి హామీ పథకం పనులలో అధికారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లకి తమ సొంత బంధువులు వారికి అనుకూలమైన వ్యక్తుల పేర్లపై రోజువారీగా పనికి వచ్చినట్లు దొంగ మాస్టర్లు వేసి నిజంగా పనికి వెళ్లిన వారికి రోజుకి 200 రూపాయలు అయితే వీరికి మాత్రం ప్రభుత్వం రోజువారీగా నిర్దేశించిన కూలీ డబ్బులను వారి ఖాతాలకు జమ చేయించి పంచుకుంటున్నారు. పనికి రాకుండా మాస్టర్ వేసిన వ్యక్తికి 40 శాతం ఫీల్డ్ అసిస్టెంట్‌కి 60 శాతం తీసుకుంటున్నారని గ్రామాల్లో భారీ ప్రచారం జరుగుతుంది. నిజాయితీగా పనికి వెళ్లిన కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లు తనకు సహకరించలేదన్న నెపంతో ప్రభుత్వం నిర్దేశించిన కూలి డబ్బులు కంటే తక్కువ పని చేశారని చూయిస్తూ వారికి తక్కువకూలి వచ్చే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్నారని కూలీలు అంటున్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకుడు, మాజీసర్పంచ్ నాగిశెట్టి చినమాలకొండయ్య సోదరుని కుమారుడు మధుబాబు, శిరీష వివాహ వేడుకల సందర్భంగా శనివారం రాత్రి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు యన్.సి.మాలకొండయ్య, సారె వెంకటసుబ్బయ్య, నాయకులు జమకాల బ్రదర్స్, దొర తిరపతయ్య, పలువురు మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## సిపిఐకి లక్ష రూపాయల నిధి అందజేత

పామూరు, మేజర్‌న్యూస్: ఇది మా కుటుంబ వేడుక మాత్రమే కాదు ఉద్యమ పట్ల మా భక్తి ప్రదర్శన కూడా అంటూ సీపీఐ సీనియర్ నాయకుడు ఆకుల మోహన్ రావు వధూవివాహ వేదికను ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా మార్చారు. తన కుమారుడు సాయి సందీప్ వివాహం సందర్భంగా పార్టీ పట్ల తన అపారమైన మమకారాన్ని చాటుతూ ఒంగోలులో ఈ నెల 20 నుండి 25 వరకు జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభల విజయానికి తమ వంతు సాయం అవసరమని భావించి లక్ష రూపాయల విరాళాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్యకు స్వయంగా అందజేశారు. హాజరైన శ్రేణులు చప్పట్లతో మోహన్ రావును అభినందించారు. ఉద్యమం కోసం మా కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్, సీపీఐ నేతలు వై.రవీంద్ర బాబు, ప్రజానాట్య మండలి నాయకులు రామకృష్ణ, రాగిపాటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ





కర్లపాలెం, మేజర్‌న్యూస్: మండలాల్లోని చిట్టచివర గ్రామాల పొలాలకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రైతులు అధైర్య పడొద్దు అన్నివేళలా ఆదుకుంటా అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రైతుల భుజం తట్టి ధైర్యాన్ని నింపారు. చిట్టచివరి గ్రామాల పంట పొలాలకు నిరంధించే పంట కాలువలను లాకులను పొలాల్లో దిగి పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ రైతులకు నరేంద్ర వర్మ ఇచ్చిన ధైర్యంతో ఆనందాల వెలువలతో రైతన్నల సమస్య మీదైనా పరిష్కారం మాత్రం బాధ్యత నాదే అన్నట్లుగా ఆదివారం నరేంద్రవర్మ తీసుకున్న బాధ్యత కర్లపాలెం చుట్టుపక్క గ్రామాల రైతన్నలను ఆనందంలోకి ముంచేత్తేలా చేసింది. కర్లపాలెం మండలం కట్టావాద గ్రామ రైతులు గత ఐదు సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులను గ్రామ రైతులు ఎమ్మెల్యే నరేంద్రవర్మ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ నేరుగా కట్టావాద గ్రామ పొలాల్లో రైతులతో కలిసి పంట కాలువలను లాకులను పరిశీలించి పంట కాలువల దగ్గర ఉన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అలాగే చిట్ట చివరి పొలాలకు నీరు అందేలా రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశించారు. కట్టా వాద పంట కాలువ పరిశీలించి పగిలిన తూములు మరమ్మత్తులు వెంటనే చేయాలని అధికారులకు ఆదేశించారు. భూమిని నమ్ముకుని వ్యవసాయమే ఊపిరిగా భావించే కట్టావాద రైతులు రాబోయే రోజుల్లో వ్యవసాయానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా కరెంటు కోత ఉండకుండా ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే నరేంద్రవర్మ రైతులకు భరోసా కల్పించారు. డెల్టా చివరి భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తక్షణమే తన సొంత నిధులతో మోటర్లు పెట్టి నీటిని సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. మాట ఇచ్చిన గంటల వ్యవధిలోనే మోటార్లను ఏర్పాటు చేసి సాగునీరు సరఫరా చేశారు. ఎమ్మెల్యే స్పందనకు కట్టావాద గ్రామ ప్రజలు అభినందనలు తెలియ జేస్తూ, నాయకత్వం అంటే అధికారాన్ని అనుభవించడానికి కాకుండా చిట్టచివర నివసిస్తున్న ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండటమే లక్ష్యం అన్నట్లుగా ఈరోజు నరేంద్ర వర్మ పట్ల చూపించిన బాధ్యతను ఎల్లప్పుడు బాపట్ల ప్రజానీకం నరేంద్ర వర్మ రుణపడి ఉండాల్సిందే అని రైతులు పేర్కొన్నారు.

# చంద్రబాబునాయుడే మా దైవం

## గ్రామ సమైక్య సంఘాల సమావేశంలో ఘాటుగా స్పందించిన మన్నం రమణయ్య



పామూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు చేసిన వ్యాఖ్యలు ముద్రావాక్యంగా నిలుస్తాయని కంబాలదిన్నె టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మన్నం రమణయ్య అన్నారు. గ్రామంలోని పాత ఆంధ్రాబ్యాంక్ వద్ద ఆదివారం జరిగిన సమైక్య సంఘాల సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నం రమణయ్య మాట్లాడుతూ నాలుగు సార్లు చంద్రబాబు నాయకత్వంలో బీఫారం పొంది ఓసారి ఆయన ఆశీర్వాదంతో గెలిచి ఇప్పుడు సీఎం చంద్రబాబును విమర్శించడం నీతి మించిన పని అన్నారు. చంద్రబాబు నాయుడు నా దైవం అన్న బాబూరావు ఇవాళ అదే నాయకున్ని అవమానిం చడం మమ్మల్ని తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ సమావేశంలో డ్వాక్రా సంఘాల మండల అధ్యక్షురాలు ఓరుగంటి సుబ్బమ్మ, సంఘ సభ్యులు గోళ్ళ రమణయ్య, గోళ్ళ వీరబాబు, కొండా మల్లేశ్వరి, ఏలూరి నర్సింహారావు, మల్లెల శ్రీనివాసులు, నల్లబోతుల జయమ్మ పాల్గొని బాబూరావు పాల్గొన్నారు.

# ఒంటి చేతితో పాలనను నిలబెట్టిన నేత చంద్రబాబు

## 267వ బూత్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రచారంలో అమీర్‌బాబు, హాజీ గౌస్



పామూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన అంటే ఫైళ్లకు వేగం సమస్యకు వెంటనే పరిష్కారం ఇంత వేగంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందంటే అది ఒక్క బాబు వల్లే సాధ్యం అని పట్టణ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌బాబు, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ హాజీగౌస్ అన్నారు. కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పిలుపు మేరకు, మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల ప్రకారం, ఆదివారం పట్టణంలోని 267వ బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచారంలో ఇంటింటికీ కర పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టిన తొలిఅడుగులోనే మార్పుస్పష్టంగా కనిపిస్తోందన్నారు.

# ఎన్ఎస్‌పి కెనాల్లో జంగిల్ క్లియరెన్స్ పూడికతీత ప్రారంభం




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు సమీపంలో గల కొప్పోలు మేజర్ వద్ద ఆదివారం 10 లక్షలు 25వేల రూపాయలు వ్యయం కాగల జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులను జిల్లా ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.వరలక్ష్మి ప్రారంభించారు. ముఖ్యంగా ఓ అండ్ ఎం ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులకు 42 లక్షల పదిహేను వేల రూపాయలను కేటాయించారు. జిల్లాకు 9 కోట్ల 63 లక్షల రూపాయలను వీటి నిమిత్తం మంజూరు చేసినట్టు జిల్లా ఎస్సీఇ వరలక్ష్మి పేర్కొన్నారు. అద్దంకి, చీమకుర్తి, దర్శి డివిజన్ పరిధిలో సాగర్ కాలువలలో జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులకు ప్రభుత్వం ఈ నిధులను కేటాయించినట్టు ఎస్సీఇ వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోల్ ఓ అండ్ యం సబ్ డివిజన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఓ అండ్ ఎం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.బాపమ్మ, జె.ఇ కే.ప్రియదర్శిని, సబ్ డివిజన్ జెఇలు అనూష, సుస్మిత, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సంతనూతలపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ సంఘం అధ్యక్షులు రామా శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు ఏ.శీను, వైస్ ప్రెసిడెంట్ కందుకూరు సుబ్బారావు, మంగమూరు యూనిట్ ఇంచార్జ్ నల్లూరి యుగంధర్, జనసేన పార్టీ నాయకులు కందుకూరి వాసు,పేర్ణమిట్ట సిపిఎం నాయకులు అన్నం సుబ్బారావు, టిడిపి నాయకులు మొలకలపల్లి శ్రీనివాసరావు, నాదెళ్ల ఆంజనేయులు, ఓ అండ్ ఎం ఒంగోలు సబ్ డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ నిర్వహించగా పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కుటుంబసభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల ప్రముఖ నాయకులు, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి భక్తులతో కలిపి మేళతాళాలు ప్రదక్షిణలు చేసి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లుచేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహ బాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మండల జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, జిల్లెళ్ళ లక్ష్మీనారాయణ బ్రదర్స్, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తనాలతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం

## – డ్వాక్రా మహిళలకు సేంద్రియ సాగుపై టిడిపి నేతల సూచన –



పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంబాలదిన్నె గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల ఆధ్వర్యంలో సేంద్రియ కూరగాయ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహించబడింది. డ్వాక్రా మహిళాసంఘం అధ్యక్షురాలు ఓరుగంటి సుబ్బమ్మ, కొండా మల్లేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షుడు మన్నం రమణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ విత్తనాలు స్వీకరించి స్వయంగా సాగుచేసి ఆదర్శంగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నేతలు గోళ్ళ రమణయ్య, గోళ్ళ వీరబాబు, ఏలూరి నరసింహారావు, కొండా మనోజ్ కుమార్, నల్లపోతుల జయమ్మ, అడుసుమల్లి జయమ్మ, ఏలూరి భాగ్యలక్ష్మి, దూతుపల్లి భూదేవి, తానికొండ వరలక్ష్మి, గోళ్ళ రమ, వడ్లమూడి భాగ్యమ్మ పాల్గొన్నారు.

# దశదినకర్మలో దామచర్ల సత్య



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మూలే రామిరెడ్డి మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి ఉప్పలపాడు టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## కదిరి పార్థసారథిని కలసిన పలువురు ప్రముఖులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథిని కోవిలంపాడు గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మండలంలోని జంగంవారిపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు గెనుపుల శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జయరెడ్డి ఈ నెల 14వతేదీ తనకుమారుడు నితిన్‌రెడ్డి వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించాలని తెలిపి శుభలేఖ అందజేశారు. అదేవిధంగా గెనుపుల శ్రీనివాసులురెడ్డి ఈ నెల 7వ తేది తనకుమారుడు మహేష్ రెడ్డి వివాహానికి వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించాలని కదిరి పార్థసారథికి వివాహ శుభలేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, గెనుపుల శ్రీనివాసులురెడ్డి, జిల్లెళ్ళ లక్ష్మీనారాయణరెడ్డి, చోడా తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు: సిఐ

### -ఓపెన్ డ్రంక్‌లో ముగ్గురుపై కేసు నమోదు



చీరాల, మేజర్ న్యూస్: పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శాంతి భద్రతల రీత్యా మందు బాబులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని రెండో పట్టణ సిఐ నాగభూషణం అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో ఆదివారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వ హించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు. అయితే దండుబాట ప్రాంతంలో ముగ్గురు యువకులు మద్యం సేవిస్తూ ఉండటంతో వారిపై ఓపెన్ డ్రంక్ కేసు నమోదు చేశారు. వీరిని సోమవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ భూముల్లోకి అడుగేస్తే జైలు ఖాయం

### తూర్పుకోడిగుడ్లపాడు భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు గ్రామంలో సర్వే నంబరు 110లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారంతో అధికారులు రంగంలోకి దిగారు. తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు ఆదేశాల మేరకు సిబ్బంది భూమిని పరిశీలించారు. అనంతరం ఆ స్థలంలోకి ఎవరూ అక్రమంగా అడుగుపెట్టరాదని హెచ్చరించేందుకు ప్రత్యక్షంగా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

## కె.వి.పాలెం రోడ్డులో లేఅవుట్‌కు అప్రూవల్ : టిపిఎస్ శారద

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణ పరిధిలో అనధికార లేఔట్ జాబితాలో ఉన్న వివిధ సర్వే నంబర్లలలో వెంచర్లు కలిగి ఉన్నాయి. వాటిల్లో ఇప్పటికే అనుమతి పొందిన కె.వి పాలెం రోడ్డు లోని సర్వే నంబర్లు 76/2ఏ & 76/3ఏ లో 5 ఎకరాల 56 సెంట్లు లే ఔట్ అప్రూవల్ అయ్యి ఉన్నాయని చీమకుర్తి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శారద తెలిపారు. ఈ సర్వే నెంబర్లు పై పొరపాటున అనధికార జాబితాలో వచ్చి ఉండటాన్ని సరిదిద్దుకొని తెలుసుకోగలరని టిపిఎస్ తెలిపారు. అధికార లేఔట్ జాబితాలో కె.వి పాలెం రోడ్ లోని సర్వే నెంబర్లలో 76/2ఏ & 76/3ఏ లో 5 ఎకరాల 56 సెంట్లు అధికారిక అనుమతి పొందిన లేఔట్ గా పరిగణించగలరని, వివరాలను ఎల్.పి., నంబర్.1149/0001/ఎల్. పిసి ఎంకె/2025., తేది 31-5-2025, సర్వే నంబర్లు 76/2ఏ,76/3ఏ., విస్తీర్ణం 5.5611 ఎకరాలు అధికారిక అనుమతి పొందిన లేఔట్‌గా పరిగణించగలరని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శారద తెలిపారు.

# కమిషనర్ తీరుపై మండిపడ్డ మాజీ ఎంపిటిసి మాధవి

**కమిషనర్ చర్యల వల్ల పార్టీకి చెడ్డపేరు**

**ప్రజలకు జవాబు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్న నాయకులు**



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్ కేవెల్ నారాయణరెడ్డి పనితీరుపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సతీమణి, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి మండి పడ్డారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ నగర పంచాయతీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన కేవెల్ నారాయణరెడ్డి ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టడం పట్ల ప్రతి ఒక్కరు సంతోషించారన్నారు. ఈ క్రమంలో స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో ప్రజల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం వద్ద ఉన్న ఫ్లెక్సీలను తాము స్వచ్ఛందంగా తొలగించాలని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇంటింటికి తిరిగి పెద్ద చెరువు సాగర్ జలాలతో నింపి మంచినీటి సమస్య తీరుస్తామని కందుల నారాయణరెడ్డి, నాయకులు హామీ ఇచ్చారని, అందుకు ప్రజలు కట్టుబడి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించుకున్నారని చెప్పారు. కందుల ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పెద్ద చెరువుకు సాగర్ జలాలు నింపే పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారన్నారు. పెద్ద చెరువుకు సాగర్ జలాలు నింపి నీటి సమస్య లేకుండా చేస్తే సాగర కనెక్షన్లను నగర పంచాయతీలో చలాన కట్టి క్రమబద్ధీకరించుకుంటామని కమిషనర్‌కు చెప్పినప్పటికీ వినకుండా సాగర్ కనెక్షన్లు తొలగిస్తూ ఎమ్మెల్యేకు, స్థానిక నాయకులకు, పార్టీకి చెడ్డ పేరు తీసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ కనెక్షన్ల తొలగింపు ప్రక్రియ1,20 వార్డుల నుండి కాకుండా కేవలం 13,14,15 వార్డులలో తొలగించడంలో ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ విషయాన్ని కమిషనర్ ను అడిగితే నాయకులు ఈ విషయంపై జోక్యం చేసుకోవద్దని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల సమస్యలను నాయకులు పట్టించుకోకుంటే మరెవరు పట్టించుకోవాలని ఆమె ప్రశ్నించారు. కమిషనర్ చర్యలతో శాసనసభ్యులకు, పార్టీకి, నాయకులకు చెడ్డ పేరు తెస్తే సహించబోమన్నారు.

# కానిస్టేబుల్ ఫలితాల్లో శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం

**పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినులు - అభినందనలు తెలిపిన కరస్పాండెంట్ మోహన్‌రావు, డైరక్టర్ వీరయ్య**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెల-2025లో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల వ్రాత పరీక్షల ఫలితాల్లో స్థానిక ఒంగోలు అంజయ్య రోడ్డులో శ్రీ వికాస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు. ఇద్దరు విద్యార్థినీలు సివిల్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైనట్లు శ్రీ వికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె.మోహన్‌రావు, డైరేక్టర్ పి. వీరయ్య తెలిపారు. తమ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన దర్శి పట్టణానికి చెందిన ఎస్.కె ఫజులున్ రాష్ట్ర స్ధాయిలో 110 మార్కులతో 173వ ర్యాంకు, పంగులూరు గ్రామానికి చెందిన పి.పావని 120 మార్కులు సాధించి కానిస్టేబుల్‌గా ఎంపిక కానున్నారని తెలిపారు. కానిస్టేబుల్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను శ్రీ వికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె.మోహన్‌రావు, డైరేక్టర్ పి.వీరయ్య అభినందించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గృహపకరణాలు దగ్ధంయేనా సంఘటన పోలవరంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన నంబూరు జార్జి ఇంట్లో షార్ట్ సర్క్యూట్తో ఇంట్లో వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫ్రిడ్జ్ బీరువా బీరువాలో గల బట్టలు కాలిపోయాయి ఇల్లు మొత్తం పొగ, మసితో పాడైపోయింది. ఇంటి వెనకాల గల రేకులు కూడా పగిలిపోయాయి. సుమారు 50 వేల రూపాయలు నష్టం జరిగిందని బాధితుడు జార్జి తెలిపారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ





దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో భక్తులు శోభాయమానంగా అలంకరింపజేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో భక్తులు అలంకరింపజేశారు. దేవస్థానం ప్రాంగణం అంతా వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం అడిగోప్పల్లో గల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి, దేవస్థానం దేవస్థానంలో వివిధ రకాల పూలతో అలంకరింపజేస్తుంటాడు.

## తాళ్లూరి రాజారావు మృతి పట్ల పందిటి హరీష్ సంతాపం

### - కుటుంబానికి ఆర్థిక సహాయం -



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్సీ పాలెంకు చెందిన టిడిపి కార్యకర్త తాళ్లూరి రాజారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల టిడిపి కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగాధ్యక్షుడు పందిటి హరిష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజారావు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించిన హరిష్, వారి బాధను తలచుకుంటూ వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి నేను మా పార్టీ అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ చిన్న హాజరత్, మోరుబోయిన దొరబాబు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, గుబ్బ అఖిల్, పానుగంటి చలపతి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను తొలగించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించి ట్రూఆఫ్ ,ఇంధన సర్దుబాటు చార్జీలు,అదనపు భారాలను తగ్గించాలని ప్రజా వేదిక కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.కొండయ్య అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలో విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ఆపాలి, ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి కరపత్రంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ అదనపు చార్జీల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ,వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఆగస్టు 5 న విద్యుత్,ప్రభుత్వ కార్యాలయాల వద్ద వినతిపత్రం ఇచ్చేందుకు ప్రజలు తరలిరావాలని కొండయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, జాలాది విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# భజంత్రీల ల్యాండ్ సమస్యపై ఎమ్మెల్యేను కలసిన టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విరువూరు రోడ్డుపక్కన భజంత్రీల ఈనాం భూమిలో 20 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేయాలంటూ పామూరు టిడిపి నేతలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కనిగిరి టిడిపి కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు.ప్రజల పరిస్థితిని వివరంగా గమనించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి వీరికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, క్లస్టర్ ఇంఛార్జీ గుంటుపల్లి శ్రీను, కో కన్వీనర్ యారవ ప్రసాద్ రెడ్డి, యూనిట్ ఇంఛార్జీ షేక్ గౌస్ బాషా, షేక్ ఖాజా రాంతుళ్ళ, నాయబ్ రసూల్, సుభాని, మోబినా మౌలాలి, మస్తాన్ బాషా, సింగన పల్లి హాజీ మస్తాన్, మస్తాన్ వలి పాల్గొన్నారు.



## డాక్టర్ సాల్మన్ మృతి బాధాకరం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పేదల వైద్యులు డాక్టర్ రిచర్డ్స్ సాన్ సాల్మన్ బాధాకరమని ఎమ్మెల్యే మాల కొండయ్య అన్నారు. సాల్మన్ సెంటర్‌లోని ఆయన పార్థివదేహానికి ఎమ్మెల్యే, కూటమి నాయకులు ఆదివారం నివాళి అర్పించారు. చీరాల ప్రాంతంలో అనేక మంది పేద ప్రజలకు వైద్యం చేసి తన తండ్రి సాల్మన్ బాటలో ఆయన కూడా పేదల వైద్యుడిగా పేరు పొందారన్నారు. సాల్మన్ సెంటర్ గ్రామపంచాయతీ ఆఫీస్‌కి భవనాన్ని కూడా ఈ వైద్యులే దానంగా ఇచ్చారని. ఆ పంచాయతీ పేరు డాక్టర్ సాల్మన్ పేరు మీద ఇప్పటికీ కొనసాగుతూ ఉన్నదని. ఇలాంటి గొప్ప వ్యక్తులు దూరం అవటం చాలా బాధాకరమైన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: బండ్ల బాపయ్య విద్యాసంస్థలలో ఇంటర్మీడియట్ ఎంపీసీలో 983/ 1000 సాధించిన నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ సుభాషిని (తండ్రి కరిముల్లా)కు ఆదివారం వ్యవసాయ ఇంజనీరింగ్ కాలేజీ బాపట్ల ప్రొఫెసర్ ఎంఎస్ బేగ్, బండ్ల బాపయ్య విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థులైన బండ్ల బాబు దేవన గంగాధర్ రావు (రామన్నపేట), కందేటి రంగా( రావూరిపేట) దాతృత్వంతో 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం కింద చదువు నిమిత్తం రావూరిపేట ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ మొహిద్దిన్ ద్వారా ఆ కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సయ్యద్ మోహిద్దిన్, బండ్ల బాబు, గుత్తి సదాశివరావు, పిచ్చుక భార్గవ్ రామ్, సయ్యద్ ఖాదర్, సయ్యద్ అజీజ్,షేక్ సుభాని కందాటి రంగ పాల్గొన్నారు.



## కోనకు శుభాకాంక్షల సునామి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి 66 వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు జన సునామీ తలపించేలా పెద్ద ఎత్తున స్థానిక చిల్లర గొల్లపాలెంలో గల ఆయన నివాసానికి చేరుకొని వేలాదిమంది పూలదండలతో బహుమతులతో దుశాలవాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సెంటిని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కార్పొరేట్ వైద్యశాల లు తమవంతు బాధ్యత వహించి ఉచిత వైద్య శిబిరాల ద్వారా వైద్యం అందిస్తున్నాయని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. ఆదివారం స్థానిక సంజీవని ఎమర్జెన్సీ స్పెషాలిటీ వైద్యశాలలో విజయవాడ సెంటినీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ ఉండే సంబంధిత వ్యాధులు రక్తపోటు వ్యాధుల పట్ల అశ్రద్ధ వహించరాదని ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో మేలు చేకూరుస్తాయన్నారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సాయినాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం గుండె పదిలంగా ఉండాలంటే నడక చాలా అవసరం అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ధూమపానం మద్యపానం కు దూరంగా ఉండాలని సూచించారు. రాబోయే కాలంలో రెడ్ క్రాస్ ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని డాక్టర్ తెలిపారు. అనంతరం రోగులకు రక్తపోటు ఈసీజీ ఏకో టెస్టు చేసి వారికి అవసరమైన రెండు వేల రూపాయలు విలువచేసే మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ హాస్పిటల్ మేనేజర్ ఉప్పాల సురేష్ బాబు, వ్యవస్థాపకులు ఏం ఎల్ సక్సేనా, కరిముల్లా ,డీఎల్ శీనివాస రావు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'జీవనది గుండ్లకమ్మ - పరిరక్షణ'అంశంపై వ్యాసరచన పోటీలు

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో విద్యార్థినీ విద్యార్థులకు, పౌరులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో ఎక్కడ నుంచైనా పాల్గొనవచ్చుననీ, ఆగస్టు ఆరవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వ్యాసరచన వ్రాసిన పేపర్స్ పట్టణంలోని మెయిన్ రోడ్, పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురు చెన్నుపల్లి నాగేశ్వరరావు బీరు వాలు షాపు నందు అందజేయవలయననీ మన్నం త్రిమూర్తులు తెలిపారు. వ్యాసరచన రెండు లేక మూడు పేజీల ఏ4 షీట్స్ లోపల వ్రాసి ఉండవలెనన్నారు. విద్యార్థిని విద్యార్థులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు పౌరులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ రెండు విభాగాలలో కలిపి ఆరుగురికి విలువైన బహుమతులు ఈనె ల ఏడవ తేదీన అందజేయబడును. బహుమ తుల ప్రధానోత్సవ కార్యక్రమం ప్రభుత్వ పాలిటె క్నిక్ కాలేజీ నందు ఉదయం 10.00 అందజే యబడతాయని, అదే సమయంలో పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9848749 979, 9182688106 నంబర్లను సంప్రదించవలెను.

## 30వ యాక్ట్‌ను తొలగించాలి: మిరియం శ్రీనివాసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు గ్రామంలో పోలీస్ వారు పెట్టిన 30వ యాక్టును వెంటనే తొలగించాలని రైతు ఉద్యమ నాయకుడు, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతంగా ఉన్న మా గ్రామంలో ఇలాంటి యాక్టులు పెట్టి రైతు ఉద్యమాన్ని అణిచివేయడం తగదని తెలిపారు. రైతులకు మద్దతుగా వస్తామంటున్న నాయకులను గ్రామంలోకి రానివ్వకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల భూములను బలవంతంగా లాక్కోవాలని చూస్తుంటే భూములను కాపాడే విధంగా వివిధ సంఘా ల నాయకులు మా గ్రామానికి వస్తుంటే శాంతి భద్రత సమస్య ఉందంటూ పోలీసు వారు సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోకుండా అడ్డుకోవడం ఏమిటని, పోలీసు వారు యాక్ట్ ను తొలగించాలని శ్రీనివాసులు పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. లేని యెడల త్వరలో ఛలో అమరావతి కార్యక్రమం నిర్వహించవలసి వస్తుందని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



బాపట్ల మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఉద్దేశానికి అనుగుణంగా స్థానిక ఏ.వి.వి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యడ్ల సత్యవతి ముందు వరసలో నిలిచారు. తల్లి లక్ష్మీకాంతమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యడ్ల సత్యవతి కూతురు మానస ముగ్గురు అదే పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రభుత్వ పాఠశాల పై ప్రజలకు నమ్మకాన్ని విశ్వాసాన్ని చాటారు. గత సంవత్సరం ఈ సంవత్సరం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించి వారి ప్రగతి సాధికారతపై తల్లిదండ్రులతో చర్చించి సూచనలు చేశారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ కే.గురుబ్రహ్మం, ఆర్.కే.ప్రసాద్ సిబ్బంది పర్యవేక్షించారు.

## ఏపిఎస్‌ఆర్టీసీలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పిచ్చయ్య**

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక ఎల్‌బిజి భవనంలో ఆదివారం డివైఎఫ్ఐ కమిటీ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో పి.నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి.పిచ్చయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని డిపోలలో డ్రైవర్, కండక్టర్ పోస్టులు కొంతకాలంగా భర్తీ చేయలేదు. ఈ కారణంగా డ్రైవరు కండక్టర్లు కొరతగా ఉంది వీటితోపాటు టెక్నికల్ నాన్ టెక్నికల్ పోస్టులో కూడా వందల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము ఆగస్టు 15 నుండి అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ఈ క్రమంలో బస్సుల సంఖ్య తోపాటు డ్రైవర్లు కండక్టర్లు ను కూడా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.నరేంద్ర, వై.డానియల్, ఎస్ఎఫ్ఐ నాయకుడు వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించే దిశగా శక్తి యాప్ ను రూపొందించిందని,కనుక శక్తి యాప్ ను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కొల్లూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ రజని అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ హై స్కూలు లో బాలికలకు శక్తి యాప్,బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ రజని మాట్లాడుతూ శక్తి యాప్ వలన నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు,చట్టపరమైన చర్యలు ప్రారంభించడం,అనుసరించుకోవడం, త్వరితగతిన పరిష్కార చర్యలు ఉంటాయన్నారు.బాధితులకు వైద్య పరమైన సహాయం మరియు కౌన్సిలింగ్ సేవలకు మార్గదర్శనం ఉంటుందన్నారు. ఆపదలో ఉన్నవారు 112, 181, 1098, 1930 ఫోన్ నెంబర్లకు తక్షణ సహాయం కోసం ఫోన్లు చేయాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆదిలక్ష్మి, అరుణ, సత్యవతి,మహిళా సంరక్షణ కార్యదర్శి, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.



## తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: పుట్టిన బిడ్డకు మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రేపల్లె లోని పట్టణ ఆరోగ్య కేంద్రం ఉప్పుడి రోడ్ వైద్యశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఏం. ఎచ్. ఓ. మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని ఈ నెల 1 నుండి 7 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం రేపల్లె లోని పట్టణ ఆరోగ్య కేంద్రం ఉప్పుడి రోడ్ వైద్యశాలలో బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సముద్రాల రమేష్, డాక్టర్ షేక్ షాహిన్,డాక్టర్ షేక్ నతిక్, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్ ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లి నోరు అదుపులో పెట్టుకో..

**మొదటి పేజీ తరువాయి** ప్రారంభించి పొలం గట్టున రైతులతో మాట్లాడితే వైకాపా జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డికి సినిమా సెట్టింగ్‌లా కనిపించిందా అంటూ మండిపడ్డారు. ప్రతి రైతుకు మేలు చేసే విధంగా పంట పెట్టుబడి సాయం కింద 20 వేలు ఇచ్చేలా ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని, దానిలో భాగంగా సీఎం చంద్రబాబు తూర్పువీరాయపాలెం రైతుల సమక్షంలో పథకాన్ని ప్రారంభించా రన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు మేలు చేసే విధంగా 46.85 లక్షల రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వైసీపీ నాయకులు దానిని అభినందించాల్సింది పోయి సినిమా సిట్టింగ్‌లా ఉందనడం చౌకుబారు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. సూపర్-6 హామీల్లో భాగంగా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నారన్నారు. వృద్ధులకు 4 వేలు పెన్షన్, 3 గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న కూటమి ప్రభుత్వ పాలన చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని, అందుకనే చౌక బారు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బూచేపల్లి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, నోటికి ఏది వస్తే అది మాట్లాడితే గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. మీ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచితే మా సమర్థవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబు స్ట్రీమ్ లైన్ చేస్తూ సూపర్-6 పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. జగన్ వీధి రౌడీలా వ్యవహరించి తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నం చేస్తున్నారని, అలా చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని హెచ్చరించారు. ఇకనైనా వైసీపీ నాయకులు విద్వేష రాజకీయాలను మానుకొని జిల్లా అభివృద్ధి కోసం సలహాలు సూచనలు తెలియజేసి పాటుపడాలని హితువు పలికారు.

## సామాజిక సేవల పెంపు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

**మొదటి పేజీ తరువాయి** హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, స్వచ్ భారత్ స్వచ్ విధ్యాలయ అభయాన్ సంస్థ, ఇండో జర్మన్ ఇన్సిట్యూట్, ఏపి న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ అభివృద్ధి కార్పొరేషన్, ఏపిఎస్ స్కిల్ అభివృద్ధి కార్పొరేషన్, హిందుస్తాన్ ప్రిఫాబ్ లిమిటెడ్, ప్రభుత్వ పాఠశాలలు, సోలార్ పివి ఎనర్జీ, నేపి హౌసింగ్ కార్పొరేషన్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలు అనేక కార్యకలాపాలు, ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను ప్రకాశం జిల్లాలోను అమలు చేయుచున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## బూచేపల్లిని దర్శి ప్రజలు క్షమించరు

**మొదటి పేజీ తరువాయి** విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండించి మనకు అందించే భూములు ఎమ్మెల్యే బూచేపల్లికి దాబాల్లో కనపడటం సిగ్గుచేటు అని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో ఉంటూ ప్రజల మధ్య ఉంటూ ప్రజలతో మమేకమై నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే నాయకుడని, జగన్ జగన్ మాదిరిగా పరదాల దాటున తిరిగే నాయకుడు కాదని డాక్టర్ లక్ష్మి అన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే ఒంగోలు పార్లమెంట్ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి జైలుకెళ్లారని అదేబాటలో చాలామంది వైసిపి నేతలు జైలుబాట పడతారన్నారు. ప్యాలెస్‌లో కూర్చొని పొలాలు దేవాలయాల సెట్టింగ్లు వేసుకుని బటన్ నొక్కి జగన్‌కు రైతులు సమస్యలు ఏం తెలుసని ప్రశ్నించారు. దర్శి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే బూచేపల్లి నిందలు నిందలు నిందలు వేసి ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని సంవత్సర కాలంలో తాను ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా ఒక్క సమస్య అయినా పరిష్కరించాడా అన్నారు. ప్రజాధనాన్ని వైసీపీ నేతలు దుర్వినియోగం చేశారన్నారు. జిల్లా పరిషత్ నిధులను నిధులు కేటాయించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని. కోట్ల రూపాయల విలువచేసే ఏబీయం ఆస్తులను కబ్జా చేసి విక్రయించింది ఎవరు ప్రజలకు తెలుసన్నారు. ప్రభుత్వ రోడ్డు పోరంబోకు భూమిని అక్రమంగా ఆక్రమించుకొని వైసీపీ నాయకుడు కమర్షియల్ బిల్డింగ్ కట్టుకోవడం మీకు ధర్మం న్యాయంగా కనబడుతుందా అని ప్రశ్నించారు. అక్రమ కట్టడాలపై అధికారులు కూల్చివేయటం మీకు లాగా కనిపిస్తుందా. నేను నేను అక్రమంగా కూలగొట్టించానని మీరు నిరూపించగలిగితే నేను రాజకీయాలకు దూరంగా ఉంటాను మీరు నిరూపించలేక పోతే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అని స్థానిక ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి సవాల్ విసిరారు. రైతుల సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని. దేశంలో ఏ నాయకుడు చేయనంత అభివృద్ధి సంక్షేమాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆమె అన్నారు గత ప్రభుత్వంరైతులను విస్మరించిందన్నారు. 3800 కోట్లతో పంటల బీమాను వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదని ఆ బాకీ ని కూటమి ప్రభుత్వం చెల్లించిందని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. వీరాయపాలెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రారంభించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమాని సూపర్ సక్సెస్ చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రానైట్ క్వారీలో ప్రమాదం.. ఆరుగురు మృతి

- ప్రమాదంపై సీఎం చంద్రబాబు, లోకేష్ ఆరా
- మృతుల కుటుంబాలకు రూ.14 లక్షలు పరిహారం
- మృతదేహాలను సొంత ప్రదేశాలకు తరలించే విధంగా చర్యలు
- మైరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు
- మైనింగ్ శాఖ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
- సానుభూతి తెలిపిన మంత్రులు స్వామి, గొట్టిపాటి, అనగాని
- ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్ జె.వెంకటమురళి



బల్లికురవ, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని బల్లికురవ మండల పరిధిలోని గంగమ్మ కొండ వద్ద సత్య క్రిష్ణ గ్రానైట్ క్వారీలో ఆదివారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సత్యక్రిష్ణ గ్రానైట్ క్వారీలో డ్రిల్లింగ్ వేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బండరాళ్లు విరిగి పడటంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో క్వారీలో 16 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు పోలీసులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. పలువురికి కార్మికులకు తీవ్ర గాయాలు కావటంతో వారిని చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బండరాళ్ల కిందపడి ఉన్న మృతదేహాలను వెలికితీసి అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు వేగవంతం చేశారు. మృతులు ఒడిశా వాసులుగా ప్రాథమికంగా గుర్తించారు. క్వారీ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరపాలని ఆదేశించారు. గ్రానైట్ క్వారీలో ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. క్వారీలో బండరాళ్లు పడి పలువురు కార్మికులు దుర్మరణం పాలవడం నన్ను తీవ్రంగా కలచివేసింది. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతి చెందడం బాధాకరం. గాయపడిన వారికి అవసరమైన వైద్య సాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. బల్లికురవలో జరిగిన గ్రానైట్ క్వారీ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. అదే విధంగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, డాక్టర్ స్వామిలు ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తామని తెలిపారు. క్వారీ అంచు విరిగి ఆరుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషాద సమయంలో మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలియజేశారు.



### పరామర్శించిన కలెక్టర్ జె.వెంకటమురళి

నరసరావుపేట ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బల్లికురవ క్వారీ ప్రమాద క్షతగాత్రులను బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి పరామర్శించారు. ప్రమాదంపై క్షతగాత్రులుతో నేరుగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో క్వారీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు, ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని చెప్పారు. ప్రమాద సమయంలో క్వారీలో మొత్తం 16 మంది కార్మికులు పనిచేస్తున్నారని, బాధితులందరూ ఒడిశా రాష్ట్రానికి చెందినవారుగా తెలిపారు. నిన్న వర్షం కారణంగా క్వారీలో ఉన్న మట్టి కదలడంతో గ్రానైట్ బండలు కిందికి జారీ పడ్డాయని ప్రాథమిక నివేదికలో తేలిందన్నారు. ఘటన స్థలంలో నలుగురు, ఆసుపత్రికి తరలించే సమయంలో మరో ఇద్దరు కార్మికులు చనిపోయారని, మరో ఎనిమిది మంది క్షతగాత్రులకు నరసరావుపేటలో చికిత్స కొనసాగుతుందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.14 లక్షల చొప్పున పరిహారం ప్రకటించినట్టు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం, స్వల్ప గాయాలైనవారికి ఒక్కొక్కరికి ?1 లక్ష సాయం అందించడంతో పాటు, క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.



# సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఒక ప్రక్క రైతులకు తలలో నాలుకగా ఉంటూ నిరంతరం సేవలు అందిస్తూ మరో ప్రక్కన సమాజ ఆరోగ్యం కోసం యోగా సాధన చేస్తున్న నిజాంపట్నం మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు ఈ సందర్భంగా ఏవో విజయరాజు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో మనిషి అనేక ఒత్తిడికి లోను అవుతున్నారని ఒత్తిడిని జయించి మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు రోగనిరోధక శక్తి పెరగటం ద్వారా జీవన ప్రమాదం పెరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు క్రమంతప్పకుండా సూర్య నమస్కారాలు చేయడం వలన శరీరం దృఢంగా ఉండి ఆయుష్కాలం పెరుగుతుందన్నారు. యోగా గురువులు కేవీఎన్ చలపతి రావు మాట్లాడుతూ యోగాతో మెదడు భాగం ఉద్యజంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏవో చుక్క విజయజు ను గుంటూరు బ్రహ్మానంద రెడ్డి స్టేడియం యోగ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, 100 మందికి పైగా యోగాసాధకులు పాల్గొన్నారు.

# అశోక్‌బాబుకు ఏదైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతుల సమస్యలపై పోరాడుతున్న వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటిఅశోక్ బాబుపై పోలీసులు సీఐ చేసిన దౌర్జన్యం క్షమించరానిదని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సను తిరస్కరించి 3వ రోజు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ అశోక్ బాబుని పరామర్శించి అనంతరం మాజీ మంత్రి అంబటి మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడే వ్యక్తులపై అక్రమ కేసులు బనాయించడం, కక్ష సాధింపు చర్యలు కూటమి ప్రభుత్వం చేపట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.భట్టిప్రోలు నుండి కనగాల వరకు మురుగు కాలములో పేరుకు పోయిన గుర్రపు డెక్క, తూటి కాడ తొలగించాలని, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అశోక్ బాబు ధర్నా చేస్తే అతనిపై పోలీసులు దాడి చేయటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, ఆందోళనలు చేపడుతున్న వ్యక్తి అశోక్ బాబు అని అన్నారు. వేమూరు నియోజకవర్గంలో అనేక పోరాటాలు చేస్తున్న మంచి నాయకుడు అశోక్ బాబు చాలా పట్టుదల కలిగిన నాయకుడు అన్నారు. పోలీసులు కొట్టడంతో ఆరోగ్యం క్షీణించిందనీ ఆందోళన వ్యక్తం చేశారు. తూటికాడ తీయడానికి కూడా చంద్రబాబు ప్రభుత్వం గందర గోళం చేస్తుందన్నారు. అశోక్ బాబు ఒక న్యాయమైన, ధర్మమైన సమస్య కోసం పోరాడుతున్నాడు గుర్రపు డెక్క, తూటి కాడలు తొలగించడం ప్రభుత్వం వల్ల కాదు అని ఒక్క మాట చెప్తే రైతులు మా ఆడ బిడ్డలే తీసుకుంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నీటి నీటిపారుదల శాఖ మంత్రి ని తోటి కాడ తొలగించడానికి మీరు అనుమతులు ఇస్తే మేమే తొలగించు కుంటాం లేకుంటే మీరైనా తొలగించండి అనుమతులైన ఇవ్వండి సమస్య పరిష్కారమైన చేయండి అంతేగాని సందిగ్ధంలో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. సంబంధిత శాఖ వారు వారు ఇబ్బంది పడతారు అని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల వైయ స్సార్ పార్టీ అధ్యక్షులు కరేటి శేషగిరి, మేడికొండ అనిల్, జిల్లా పరిషత్ సభ్యులు బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, కౌన్సిల ర్ చదలవాడ శ్రీనివాసరావు, రాష్ట్ర జాయిం ట్ సెక్రె టరీ చిత్రాల ఓబెద్, చిమట బాలాజీ, అబ్దుల్ కుదూ స్, పట్టెం శ్రీనివాసరావు, రేపల్లె వేమూరు నియో జకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్:ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించే దిశగా శక్తి యాప్ ను రూపొందించిందని,కనుక శక్తి యాప్ ను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కొల్లూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ రజని అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ హై స్కూలు లో బాలికలకు శక్తి యాప్,బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ రజని మాట్లాడుతూ శక్తి యాప్ వలన నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు,చట్టపరమైన చర్యలు ప్రారంభించడం, అనుసరించుకోవడం, త్వరితగతిన పరిష్కార చర్యలు ఉంటాయన్నారు.బాధితులకు వైద్య పరమైన సహాయం మరియు కౌన్సిలింగ్ సేవలకు మార్గదర్శనం ఉంటుందన్నారు. ఆపదలో ఉన్నవారు 112, 181, 1098, 1930 ఫోన్ నెంబర్లకు తక్షణ సహాయం కోసం ఫోన్లు చేయాలన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాల గురించి వివరించారు.అంగన్వాడీ కేంద్రాలలో జరిగే అవగాహన సదస్సులకు కిశోరి బాలికలు హాజరు కావాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆది లక్ష్మి,అరుణ,సత్యవతి,మహిళా సంరక్షణ కార్యదర్శి,ఉపాధ్యాయులు,బాలికలు పాల్గొన్నారు.



## విద్యుత్తు స్మార్ట్ మీటర్లును తొలగించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించి ట్రూఆఫ్ ,ఇంధన సర్దుబాటు చార్జీలు,అదనపు భారాలను తగ్గించాలని ప్రజా వేదిక కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.కొండయ్య అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలో విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ఆపాలి, ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి కరపత్రంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచి 32 వేల కోట్లు ప్రజలపై భారం మోపిందన్నారు.విద్యుత్ బాదుడు ఉండదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.అదనపు చార్జీల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ,వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఆగస్టు 5 న విద్యుత్ ,ప్రభుత్వ కార్యాలయాల వద్ద వినతిపత్రం ఇచ్చేందుకు ప్రజలు తరలిరావాలని కొండయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగేశ్వరరావు, జాలాది విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరి మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: లారీని కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం చిన్నుల గారిపల్లికి చెందిన పులి గంగాధర్ (35) గల వ్యక్తి మృతి చెందిన సంఘటన సూరారెడ్డిపాలెం ఫ్లైఓవర్ దగ్గర జరిగింది. ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపిన ప్రకారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం చిన్నులగారిపల్లెకు చెందిన పులి గంగాధర్ అతని భార్య గాయత్రి, అత్త రాదా, కొడుకు కాంధర్యులు నలుగురు కలిసి చెన్నైలోని తమ వ్యక్తిగత పనులకు వెళ్లినట్లు తెలిపారు. చెన్నైలో పనులు చూసుకుని తిరిగి హైదరాబాదుకు కారులో ప్రయాణమై వెళుతుండగా మార్గమధ్యంలో మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం ఫ్లైఓవర్ వద్ద వచ్చేసరికి గంగాధర్ నిర్లక్ష్యంతో తన ముందు వెళుతున్న లారీని వెనుక వైపు కంట్రోల్ తప్పి ఢీకొన్నట్టు తెలిపారు. ఈ ప్రమాదంలో గంగాధర్ కు తగిలిన గాయాల వలన వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు వైద్యశాలకు తరలిస్తుండగా గంగాధర్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో గంగాధర్ అత్త రాధకు, కుమారుడు గాంధర్యులకు తలకు గాయాలు కావడంతో వారిరువురిని ఒంగోలు ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## రైతు సమస్యలపై స్పందిస్తే కక్ష సాధింపు: ఎంపిపి



రేపల్లె మేజర్ న్యూస్: ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం పనిచేసే నాయకులపై కక్ష సాధింపుతో వేధించటం సముచితం కాదని భట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ల విభాగం మండల అధ్యక్షురాలు వెంకట లలిత మల్లేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన అశోక్ బాబును పరామర్శించిన అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం లో ని భట్టిప్రోలు సమీపంలో డ్రైన్లలో గుర్రపు డెక్క చేరి మురుగు పోయేం దుకు అవకాశం లేక రైతులు ఇబ్బంది పడుతు న్నారని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటీ అశోక్ బాబు ఆందోళన చేపడితే దిగివచ్చిన ప్రభుత్వ యంత్రాంగం మురుగు కాలువలో గుర్రపు డెక్క తొలగింపుకు చర్యలు చేపట్టార న్నారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులు ఆ పనులు చేయకుండా నిలుపుదల చేయటం దారుణమన్నారు. రైతు పక్షంగా పనిచేస్తున్న నాయకులపై అధికార పక్ష నాయకులు ప్రభుత్వ అధికారులు కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించటం సరి అయిన పద్ధతి కాదన్నారు.ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి రైతు ప్రయోజనాలు కాపాడే విధంగా డ్రైన్లలో గుర్రపు డెక్క తొలగించి రైతు ప్రయోజనాలు కాపాడాలని ఎంపీపీ వెంకట లలిత కుమారి ప్రభుత్వాని డిమాండ్ చేశారు.



## సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఒక ప్రక్క రైతులకు తలలో నాలుకగా ఉంటూ నిరంతరం సేవలు అందిస్తూ మరో ప్రక్కన సమాజ ఆరోగ్యం కోసం యోగా సాధన చేస్తున్న నిజాంపట్నం మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు ఈ సందర్భంగా ఏవో విజయరాజు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో మనిషి అనేక ఒత్తిడికి లోను అవుతున్నారని ఒత్తిడిని జయించి మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు రోగనిరోధక శక్తి పెరగటం ద్వారా జీవన ప్రమాదం పెరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు క్రమంతప్పకుండా సూర్య నమస్కారాలు చేయడం వలన శరీరం



దృఢంగా ఉండి ఆయుష్కాలం పెరుగుతుందన్నారు. యోగా గురువులు కేవీఎన్ చలపతిరావు మాట్లాడుతూ యోగాలో ప్రణమము, నాడి చోధనం, కపాలాచాతి చేయటం వలన మెదడు భాగం ఉద్యజంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏవో చుక్క విజయజు ను గుంటూరు బ్రహ్మానంద రెడ్డి స్టేడియం యోగ అసోసియేషన్ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, 100 మందికి పైగా యోగాసాధకులు పాల్గొన్నారు.

## మండలంలో పలువురికి బూచేపల్లి పరామర్శ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం లోని తూర్పుగంగవరంలో అనారోగ్యం తో బాధపడుతున్న పలువురు వైఎస్సార్సీపీ కార్యకర్తలకు వైసీపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మాజీ పార్టీ ప్రధాన కార్యదర్శి యాడిక యలమందా రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదానికి గురై చెయ్యికట్టు కట్టించుకుని నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాదం జరిగిన తీరును వివరాలను డాక్టర్ బూచేపల్లి అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా భీమిని సుబ్బారావు, గోల్డ్ వెంకటేశ్వర రెడ్డి అమ్మ అంకమ్మ, నగళ్ల పాపయ్య ను పరామర్శించారు. అనంతరం తాళ్లూరు మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి, వైసీపి నాయకుడు కోట క్రిష్ణా రెడ్డి తల్లి హనుమమ్మ సంస్మరణ దినోత్సవంను హాజరై నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ అధ్యక్షుడు టీవీ సుబ్బా రెడ్డి, పార్టీ సంయుక్త కార్యదర్శి పోశం మధుసూధన రెడ్డి, మాజీ ఎంపీపీ గోళ్లపాటి మోషే, మాజీ ఎఎంసీ డైరెక్టర్ గుజ్జులయోగి రెడ్డి, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాస రావు, దేవదానం, లాయర్ బి.నాగమల్లేశ్వర్ రెడ్డి, యత్తపు మధుసూధన రెడ్డి, కొండా రెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి, మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బచ్చ, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీపై వైసిపి విస్తృతస్థాయి సమావేశం





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' అనే నినాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎర్రగొండపాలెం తాటిపర్తి చంద్రశేఖర్‌కు మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఫారెస్ట్ చెక్ పోస్ట్.నుండి నటరాజ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం యువత కేరింతలు, జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. సభా ప్రాంగణంలో తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు గతంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ అవాస్తవమని, ప్రజలను మోసం చేయడమే ఆయన శైలి అని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మ యల్లేష్, ఒంటేరు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, వైఎస్ఆర్సిపి నాయకులు గుండారెడ్డి రమణారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, లాలూ నాయక్, బొగ్గర రమేష్, మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీలు, సర్పం చులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.